# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

బుధవారం
21.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి




చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190




3

## తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం అవ్వండి

పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం,
పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
పెట్టుబడులు పెట్టండి...
రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
"ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో
దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన
మంత్రి శ్రీధర్ బాబు

# హరీశ్‌పై సిట్ ప్రశ్నల వర్షం

2

➤ ఏడున్నర గంటలపాటు విచారించిన అధికారులు

- తిరుపతన్న.. ప్రణీత్‌రావు, శ్రవణ్‌రావుకు అన్నిసార్లు ఫోన్లెందుకు చేశారు?
- నంబర్లు ఇచ్చి ఫోన్లు ట్యాప్‌చేయాలని కోరారా?
- మాజీ మంత్రి హరీశ్ రావుకు సిట్ ప్రశ్నలు
- మరోసారి పిలిచే అవకాశం ఉందని సంకేతాలు

మళ్లీ పిలుస్తం
హరీశ్‌రావు విచారణ పూర్తికాలేదు
ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తాం
సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటన



ఎస్ఐబీ కార్యాలయంలో కాకుండా ఒక న్యూస్ చానల్ యజమానికి చెందిన ప్రదేశంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన అంశంపై సిట్ అధికారులు మాజీ మంత్రి హరీశ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. 'ఆ న్యూస్ చానల్ యజమానికి, అతనికి సహకరించిన ఎస్ఐబీ బృందానికి మీరేమైనా ఫోన్ నంబర్లు ఇచ్చి ట్యాపింగ్ చేయాలని కోరారా లేకపోతే నాటి ఎస్ఐబీ బృందంలోని తిరుపతన్న, ప్రణీత్‌రావు, చానల్ యజమాని శ్రవణ్ రావుతో ఫోన్లో అన్నిసార్లు ఎందుకు మాట్లాడారు. అని ప్రశ్నించినట్లు సమాచారం.

## మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు

మంత్రి పొన్నం ప్రభాకర్



2

## నితిన్ నబీనే నా బాస్

పార్టీ కార్యకర్తగా
ఆయన ఆదేశాలను పాటిస్తా.. ప్రధాని మోదీ



2లో

### కమలానికి కొత్త సారధి

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్

# రేవంత్‌ది బురద బుద్ధి

## విచారణ పేరుతో బీఆర్ఎస్ నేతలకు వేధింపులు

- హరీశ్‌రావును జైలుకు పంపాలని తహతహలాడుతున్నారు
- బొగ్గు కుంభకోణంపై నిలదీసినందుకే హరీశ్ విచారణ
- వాటాల పంచాయితీలో తేడాలతోనే నైనీ బ్లాక్ టెండర్లు రద్దు
- బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి
- ఎన్ని సిట్‌లు వేసినా ఎదుర్కొంటాం..భయపడేది లేదు
- సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సిట్‌లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీం కోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

➤ వివరాలు..03లో..



# మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి20 :**

మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశా రు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆరువతీతీంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడా రు.మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చే టప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపా రు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50 ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించా రు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూలైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# నితిన్ నబీనే నా బాస్

### పార్టీ కార్యకర్తగా ఆయన ఆదేశాలను పాటిస్తా.. ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి 20:**

బీజేపీ కార్యకర్తనైన తనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బాస్ అని ప్రధాని మోదీ అన్నారు. పార్టీ పరంగా ఆయన చేసే సూచనలను పాటిస్తానని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బిహార్‌కు చెందిన నితిన్ నబీన్(45) మంగళవారం ఆ బాధ్యతలు స్వీకరించారు. న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె. లక్ష్మణ్.. తొలుత నితిన్ నబీన్ ఎన్నికను ప్రకటించారు. అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమక్షంలో నితిన్ నబీన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లా డుతూ.. పార్టీకి సంబంధించిన విషయాల్లో నితిన్ నబీన్ తనకు బాస్ అని స్పష్టం చేశా రు. తనతోపాటు పార్టీలో ఉన్నవారందికీ నితినే అధ్యక్షుడని పేర్కొన్నా రు. బీజేపీ నడిపించడమే కాక మిత్రపక్షాలను సమన్వయం చేసుకునే బాధ్యత కూడా నితినేదేనని అన్నారు. 1981-1996 మధ్య కాలంలో జన్మించిన నబీన్ ఈ సహస్రాబ్ది నేత అని, భారత దేశంలో జరిగిన మార్పులన్నీ ప్రత్యక్షంగా చూసిన తరానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. బాల్యంలో రేడియోలో వార్తలు విన్న తరం నుంచి ఏఐని ఉపయోగించడంలో ఆరితేరిన తరం వరకూ నితిన్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. బీజేపీ అధ్యక్షులు మారినా ఆదర్శాలు మారవని స్పష్టం చేశారు. గౌరవనీయులైన నితిన్ నబీన్ అంటూ ప్రసంగించిన ప్రధాని మోదీ.. గత 11 ఏళ్లలో తన హయాంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. తన పనిని అధ్యక్షుడి ముందు ఉంచానని, ఆయన ఆదేశాలు, సూచనలు కోసం ఎదురుచూస్తున్నానని వ్యాఖ్యానించారు. అక్రమ చొరబాట్లతో దేశ భద్రతకు ముప్పు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వాల పట్ల సానుకూలంగా ఉన్న వారిని, జర్నలిస్టులను అర్బన్ నక్సల్స్ బెదిరిస్తున్నారని తెలిపారు.ఇక, పార్టీ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాన సేవకుడుగా పనిచేస్తూ కార్యకర్తలకు ప్రేరణగా నిలిచారని కొనియాడారు. ఓ సామాన్య కార్యకర్తను పార్టీలో అగ్రస్థానానికి ఎంపిక చేసినందుకు కృత జ్ఞతలు తెలిపారు. రాజకీయాలు స్వల్పకాలిక ప్రయోగం కాదని, దీర్ఘకాలిక బాధ్యత అని భావించాలని కార్యకర్తలకు సూచించారు. తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరిలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు శ్రమించాలని, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.





## తిరుపతన్న.. ప్రణీత్‌రావు, శ్రవణ్‌రావుకు

# అన్ని సార్లు ఫోన్లెందుకు చేశారు?

### నంబర్లు ఇచ్చి ఫోన్లు ట్యాప్‌చేయాలని కోరారా?
### మాజీ మంత్రి హరీశ్ రావుకు సిట్ ప్రశ్నలు
### ఏడున్నర గంటలపాటు విచారించిన అధికారులు

**హైదరాబాద్ , జనవరి 20 :** ఎస్ఐబీ కార్యాలయంలో కాకుండా ఒక న్యూస్ చానల్ యజమానికి చెందిన ప్రదేశంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన అంశంపై సిట్ అధికారులు మాజీ మంత్రి హరీశ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. 'ఆ న్యూస్ చానల్ యజమానికి, అతనికి సహకరించిన ఎస్ఐబీ బృందానికి మీరేమైనా ఫోన్ నంబర్లు ఇచ్చి ట్యాపింగ్ చేయాలని కోరారా లేకపోతే నాటి ఎస్ఐబీ బృందంలోని తిరుపతన్న, ప్రణీత్‌రావు, చానల్ యజమాని శ్రవణ్ రావుతో ఫోన్లో అన్నిసార్లు ఎందుకు మాట్లాడారు. అని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి హరీశ్ రావును సిట్ అధికారులు మంగళవారం ఏడున్నర గంటల పాటు విచారించారు. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు హరీశ్ వచ్చారు. న్యాయవాదులతో కలిసి వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. విచారణకు కేవలం ఒక్కరే రావాలని, న్యాయవాదులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో హరీశ్ రావు ఒక్కరే లోపలికి వెళ్లారు. సాయంత్రం 6.30 గంటల తర్వాత సిట్ అధికారులు వాంగ్మూలం నమోదు చేసి ఆయనను పంపివేశారు. హరీశ్‌ను ప్రధానమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారించామని, మరోసారి ఆయనను పిలిచే అవకాశం ఉందని సిట్ అధికారులు చెబుతున్నారు. హరీశ్ వాంగ్మూలాన్ని వీడియో సాక్ష్యాలతో నమోదు చేశామని దర్యాప్తు అధికారులు తెలిపారు. సిట్ దర్యాప్తు అధికారి, ఏసీపీ వెంకటగిరి చాలాసేపు హరీశ్‌ను ప్రశ్నించారు. ఆ తర్వాత ఏసీపీ రవీందర్ రెడ్డి కూడా కొద్ది సేపు ఆయనను ప్రశ్నించారని తెలుస్తోంది.

**మళ్లీ పిలుస్తం హరీశ్‌రావు విచారణ పూర్తికాలేదు:ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తాం సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటన**

**హైదరాబాద్, జనవరి 20:** పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విచారణ ఇంకా పూర్తికాలేదని స్పెషల్ సిట్ చీఫ్ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఎదుట విచారణ జరిగిందని పేర్కొన్నారు. అయితే, తన కుమారుడి విమాన ప్రయాణం ఉన్నందున విచారణ త్వరగా ముగించాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారని, ఆయన అభ్యర్థన మేరకు త్వరగా ముగించామని తెలిపారు. కాగా, ఈ కేసు దర్యాప్తుతో సంబంధం ఉన్న సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ సంప్రదించొద్దని, ప్రభావితం చేయొద్దని, జోక్యం చేసుకోవద్దని ఆయనకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని పేర్కొన్నా రు. అవసరమైతే తదుపరి విచారణ నిమిత్తం మళ్లీ పిలుస్తామని తెలియజేసినట్టు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 2024 మార్చి 10 నుంచి సమగ్ర దర్యాప్తు కొనసాగుతున్నదని, ఇప్పటికే కొంతమంది నిందితులపై ప్రధాన చార్జిషీటు దాఖలు చేశామని వివరించారు. కేసుకు సంబంధిం చిన ఇతర అంశాలపై ఇంకా లోతుగా దర్యాప్తు కొనసాగుతున్నదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ హరీశ్ రావును విచారిస్తున్నారంటూ తప్పుడు సమా చారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు.



# సీఎం రేవంత్‌ది బురద బుద్ధి

**విచారణ పేరుతో బీఆర్ఎస్ నేతలకు వేధింపులు**

**హరీశ్‌రావును జైలుకు పంపాలని తహతహలాడుతున్నారు..**

**బొగ్గు కుంభకోణంపై నిలదీసినందుకే హరీశ్ విచారణ**

**వాటాల పంచాయితీలో తేడాలతోనే నైనీ బ్లాక్ టెండర్లు రద్దు**

**బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**

**ఎన్ని సిట్‌లు వేసినా ఎదుర్కొంటాం**

**రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్**

**హైదరాబాద్, జనవరి20**

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సిట్‌లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్‌రావును విచారణపేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయట పెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజన్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదృష్టం అందలం ఎక్కిస్తే.. రేవంత్‌ది మాత్రం బురద బుద్దేనేని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నాళ్లు లీకుల మీద బతుకుతారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎందుకు ఒక్క అధికారిక ప్రెస్‌మీట్ పెట్టరని నిలదీశారు. విచారణ పేరుతో బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ సర్కార్ వేధిస్తోందని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు భూ అరాచకాలపై సిట్ ఎందుకు వేయటం లేదని ఆయన ప్రశ్నించారు. ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్‌లో రూ.8 కోట్లు డిమాండ్ చేస్తే.. ఎందుకు సిట్ వేయరు. అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగస్వామ్యమైన అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని సూచించారు. కేబినెట్‌లో దండుపాళ్యం బ్యాచ్ ఉందని ఎద్దేవా చేశారు. దందాల నుంచి దృష్టి మరల్చడానికే సిట్ విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ముట్టుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. ఇంకా ఆయనను సీఎంగా గుర్తించటం లేదని సెటైర్లు వేశారు.



# తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం అవ్వండి

**2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం**

**పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం**

**పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి**

**"ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**

**వాస్తవం:హైదరాబాద్:**

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామి కాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూ ఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్‌లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో




కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి




ఎకో సిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.0, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
# పరీక్షల పట్ల అవగాహన

**అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్**



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని కూచారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ఏ విధంగా చదవాలి అనే అంశాలపై మంగళవారం అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలా సన్నద్ధం కావాలి, మంచి మార్కులు ఏ విధంగా తెచ్చుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకూ వివరించారు. పాస్ అవ్వడం అనేది పెద్ద విషయం కాదని,కష్టపడి ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో
## బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

**బిజెపి ఎన్నికల ప్రచార ఇంచార్జి లింగంపల్లి శంకర్**

**వాస్తవం : సిరిసిల్ల**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జ్ లింగంపల్లి శంకర్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నా రని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు తగిన నిధులు అందలేదని విమర్శించారు. పట్టణాల్లో జరుగుతున్న స్వల్ప అభివృద్ధి కూడా కేవలం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే సాధ్యమవు తోందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి ఉండదని, ఆ పార్టీ పాలనలో పట్టణాలు మరింత వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు ఆదర్శంగా మారాలంటే బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టే పార్టీలను నమ్మ వద్దని, అభివృద్ధికి కట్టుబడి ఉన్న బీజేపీ అభ్యర్థులను అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని లింగంపల్లి శంకర్ కోరారు.

## జిల్లా విద్యాశాఖాధికారిగా
## డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి నియామకం

**వాస్తవం: సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించాలని కరీంనగర్ ప్రభు త్వ డయట్ కళాశాల లెక్చరర్ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డిని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ ఇ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ బాధ్యతలను నిర్వహిస్తున్న ఎస్ వినోద్ స్థానంలో జగన్ మోహన్ రెడ్డిని నియమిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే విధుల్లో చేరి, బాధ్యతలు స్వీకరించాలని డైరెక్టర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# స్వచ్ఛభారత్ నిధులతో పబ్లిక్ టాయిలెట్ల శంకుస్థాపన

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ మిషన్ నిధుల నుండి పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ నగందుల నర్సింలు తెలిపారు. మంగళవారం రోజున గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బంధారపు వెంకట్ రెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ప్రజలు, ముఖ్యంగా ప్రతి వారం సంతకు వచ్చే వ్యాపారులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి స్వచ్ఛభారత్ నిధులు మంజూరు చేయించి పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం కలుగుతుందని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలు షురూ..

**కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రవేశాల ప్రచార వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**
**పేద-మధ్యతరగతి మైనార్టీ విద్యార్థులకు మంచి అవకాశం**
**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వాస్తవం : మందమర్రి:**




మంచిర్యాల జిల్లాలోని మందమర్రి ,చెన్నూరు ,లక్ష్యట్ పేట ,హాజీపూర్ ,జైపూర్, కోట పల్లి, వేమనపల్లి, భీమారం ,బెల్లం పల్లి ,నెన్నల్ ,కన్నెపల్లి ,కాసిపేట మండలాలలో, మున్సిపాలిటీలలో, గ్రామాలలో, టౌన్లలో నివసిస్తున్న పేద ,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మైనార్టీ విద్యార్థులందరూ.. ఉచిత విద్య కై జిల్లాలోని మైనార్టీ గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని, ఉన్నతమైన విద్యను అభ్యసించి ,జీవితంలో ఉన్నతమైన శిఖరాలు చేరుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. ఈ సందర్భంగా.. ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల విద్యా సంస్థల్లో ఐదవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, మైనార్టీ విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నీరటి రాజేశ్వరి, విజిలెన్స్ అధికారులు ఎండి తాహెరుద్దీన్,అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, మంచిర్యాల కాలేజ్, పాఠశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య ,చెన్నూరు పాఠశాల ప్రిన్సిపల్ గోపి, చెన్నూర్ కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య సమక్షంలో.. బెల్లంపల్లి ప్రిన్సిపాల్ ఎండీ.నీలు ప్రకటించారు.

# ప్రజల అభివృద్ధే ధ్యేయం

**- జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌సీ సంతోష్**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి పోచమ్మ ఆలయం వద్ద, మంగళవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ సొంత నిధులతో బోర్ వేయించరు. పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎన్.సి సంతోష్ మాట్లాడుతూ...గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 7వ వార్డ్ ఎర్రవల్లి, సింగారం ప్రజల బాధల్లో కష్టాల్లో భాగస్వామిని అవుతా, ప్రజల అభివృద్దె ద్యేయంగా ముందుకు వెళ్తా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ అన్నారు. ఆరచవతీతీచండచవతీతీచర్ కాలనీ వాసుల కోరిక మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వేయించడం జరిగిందని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్‌గా పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# బాలల చదువే భవితకు వెలుగు

**తెలంగాణ మోడల్ స్కూల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన**
**అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్**



**వాస్తవం: రామగుండం రూరల్:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతులమీదుగా మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు టీచర్ ఆంగోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల చదువే భవితకు వెలుగని నినాదంతో గ్రామంలో పట్టణంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా చదువుకోవాలని వారి తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు పంపించాలని అలాంటప్పుడే తల్లిదండ్రులకు వారి పిల్లలు చదువుకొని ఒక గొప్ప విద్యావంతులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహసీల్దార్ మల్యాల తిరుపతి, టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గిర్రవార్లు సడెంక శ్రీమన్, గుంట రమేష్, యువకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**నో హెల్మెట్.. నో పెట్రోల్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులు బాధ్యతగా పని చేయాలి**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**





ఎన్నికల నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని, పెండింగ్ కేసులను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా పోలీస్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ లను నిందితులపై, తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అధికారులు అందరు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా పరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,ప్రతి రోజు రౌడీ,హిస్టరీ షీటర్స్ ని తనిఖీ చేస్తూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు , మట్కా , జూదం , అక్రమ ఇసుక రవాణా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనంపై కఠినంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్ లపరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. అరైవ్...అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాహనదారులకు , ప్రజలకు , విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, నో హెల్మెట్ నో పెట్రోల్ పై వాహనదారులకు అవగాహన కల్పించాడంతో పాటుగా పెట్రోల్ బంక్‌ల వద్ద నో హెల్మెట్..నో పెట్రోల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్., అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వేంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిసిర్బీ ఇన్స్ స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్ రవి, పిసిఆర్ ఇన్స్ స్పెక్టర్ మధుకర్, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, రమేష్ సిబ్బంది, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే రామగుండం అభివృద్ధి

**మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ చరమగీతం పాడండి**

**కార్పోరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి**

**దబ్బాల కల మెడికల్ కళాశాల ఈ ప్రాంతానికి తీసుకువచ్చిన ఘనత మాది**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



కార్పోరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ అన్నారు.46వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి శ్రీనివాస్ ఎాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభయాస్తం కార్డు ఇచ్చి నెల రోజుల్లో హామీలను అమలు చేస్తామని ఓట్లు వేయించుకుని రెండు సంవత్సరాలు గడుస్తున్నా హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వృద్ధులకు నాలుగు వేలు పెన్షన్ మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని అబద్ధపు హామీలను చెప్పి మోసం చేశారన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అభయ హస్తం బాకీ కార్డులను చూపించి హామీలు ఎందుకు నెరవేర్చలేదని నిలదీయాలని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో కమీషన్లు ..కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని అభివృద్ధి సాకుతో చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారిని రోడ్డున పడేసారన్నారు. మా హాయంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల రామగుండం తీసు కువచ్చి 510 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చామన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలి పించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 46 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా కందుకూరి శ్రీనివాస్ ఆయన ప్రకటించారు. నాయ కులు మిర్యాల రాజి రెడ్డి ,మూల విజయ రెడ్డి ,గోపు అయులయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు, మారుతి, నడిపెల్లి అభిషేక్ రావు, నడిపెల్లి మురళీధర్ రావు, సింహచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, రవి ,ఎంచర్ల మహేష్ , రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ భవాని స్పటిక లింగేశ్వర స్వామి 14వ వార్షికోత్సవం

### ఆలయ పూజారులు మాణిక్ శర్మ కన్నయ్య శర్మ

**హత్నూర : వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో, ఓం శ్రీ శంభో మహా దేవాలయం శ్రీ భవాని స్పటిక లింగేశ్వర స్వామి దేవస్థానం 14వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు, మాణిక్ శర్మ కన్నయ్య శర్మ, ఆలయ కమిటీ గ్రామస్తులు తెలిపారు, పూజా కార్యక్రమాలు, ఈనెల 24వ తేదీన శనివారం సుప్రభాత సేవ. మహన్యాస పూర్వ రుద్రాభిషేకం, గణపతి పూజ. పుణ్యావ హచనం పంచగవ్యపోషణం.ఋత్విక్ వరుణం. అఖండ దీపస్తాపనం. కలశాస్థాపనం, సర్వతోభద్ర మంటపం. వాస్తు నవగ్రహ చతుషష్టి యోగిని దేవత. క్షేత్రపాలక మండప దేవత ఆవాహ






నం. రుద్రసాహిత చండి హవనములు. జయాదులు. పూర్ణాహుతి మరియు, అగ్నిగుండాలు బండ్ల ఊరేగింపు కార్యక్రమం అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుం దని వారు తెలిపారు. అనంతరం మాఘ శుద్ధ సప్తమి 25న ఆదివారం రోజున, ఆది దంపతుల కళ్యాణం పాచి బండ్లు ఊరేగింపు అనంతరం రథోత్సవం జరుపు కార్యక్రమం ఉంటుందని ఆలయ పూజారులు తెలిపారు ఈ యొక్క జాతర కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ స్పటిక లింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందగలరని పిలుపునిచ్చారు.

# వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షుడిగా శేఖరప్ప



**వాస్తవం : దౌల్తాబాద్:**

వీరశైవ లింగాయత్ మండల నూతన అధ్యక్షుడిగా పట్నం శేటి శేఖరప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాదంశెట్టి ఆనందం, ఉపాధ్యక్షుడుగా కంజర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా కంజర్ల నాగేష్, సహాయ కార్యదర్శిగా ప్రసాద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేఖరప్ప మాట్లాడుతూ మండలంలో లింగాయత్ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేశం, శ్రీనివాస్, శ్రీశైలం, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా పోటీల్లో పాల్గొనాలి



**వాస్తవం : దౌల్తాబాద్:**

గ్రామాల్లో ఉన్న యువకులు సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఎంపీడీవో సయ్యద్ గఫూర్ కాద్రి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం ట్రోఫీ పై పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల పిఈటి లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం ట్రోఫీ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అన్ని గ్రామాల్లో క్రీడలను ప్రారంభించాలని కోరారు. క్రీడాకారులు తమ పంచాయతీ కార్యదర్శులు, పిఈటీల సహకారంతో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర రావు, మండల విద్యాధికారి కనకరాజుతోపాటు పంచాయతీ కార్యదర్శులు, పిఈటిలు పాల్గొన్నారు.

# గోశాలల నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

### రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

అధునాతన గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి తెలిపారు. అధునాతన పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, యాదాద్రి భువనగిరి లక్ష్మీనరసింహ స్వామి, ఆలయాలకు అనుబంధంగా గోశాలల నిర్మాణం తదితర అంశాలపై రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన పద్ధతుల్లో గోశాలల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. జిల్లాల్లో గోశాలల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని కలెక్టర్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుర్తించాలని సూచించారు. దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, వివరాలు పంపించాలని ఆదేశించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో స్థలం గుర్తించామని, దానిని తాను పరిశీలించానని జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనంను పరిశీలించిన

# మండల ప్రత్యేక అధికారి



**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద తడగూర్, ఆవల్గావ్, కొడిచర, గ్రామాల్లో మంగళవారం రోజున మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు ఎంపీడీవో రాణి, ఎంపీవో వెంకట నరసయ్య ఏపీవో, పద్మ సందర్శించి ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వారు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రత్యేక అధి కారి సూచించినట్లు తెలిసింది. అధికారుల పర్యటనలతో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అధికారులు ఆదేశాల మేరకు వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని తెలిపారు. అధికారుల గ్రామాల సందర్శన పనులపై పరిశీలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింతగా ముందుకు కొనసా గేలా కృషి చేస్తామని సర్పంచులు అధికా రులతో మాట్లాడుతూ తెలిపారు.

# అక్బర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి దామోదర్

**వాస్తవం : అందోల్**

మంగళవారం జోగిపేట పర్యటనలో భాగంగా ఇటీవల కాంగ్రెస్ నాయకుడు అక్బర్ తండ్రి మరణించిన వార్త తెలుసుకొని మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం నాడు అక్బర్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అక్బర్ వాళ్ళ తల్లిని ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లప్పుడు నేను ఉంటాను అని బరోసా ఇచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మంత్రిగారి వెంట పట్టణ మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్ ఆత్మ కమిటీ, డైరెక్టర్, చిట్యాల మధు,నాయకులు సత్యప్రత్ కోపికే రాజశేఖర్,గుర్రపు కృష్ణ ,ఆకుల నందు,జీషాన్,ఖాజా,శాంషీర్, సైలాన్,చోటు, నశీర్,పలువురు పాల్గొన్నారు.



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**రోడ్డు భద్రత అవగాహన నిర్వహించిన ఎస్సై శ్రీధర్ రెడ్డి**

**హత్నూర : వాస్తవం**





సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గ్రామంలో ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు ప్రాణ నష్టం కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వాహనదారులకు విస్తృతంగా అవగాహనా కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా బ్రేత్ అనలైజర్ తో వాహనదారులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనం చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తారు ఒక క్షణం మద్యం మత్తులో చేసిన నిర్లక్ష్యం జీవితాంతం పశ్చత్తాపానికి దారి తీస్తుంది అని రోడ్డు ప్రమాదంలో ఎక్కువ శాతం ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణంగా మారుతుందని ప్రజలు స్వచ్ఛందంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించి మద్యం సేవించినప్పుడు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయం మార్గాలు ఎంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని రాబోయే రోజుల్లో కూడా ఇలా రాబోయే రోజుల్లో కూడా ఇలాటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు.

## హైదరాబాద్ వద్దు ...

# రంగారెడ్డి కావాలి



**వాస్తవం: రాజేంద్రనగర్**

రంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ)కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అరంగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు, హైదరాబాద్ జిల్లా వద్దు రంగారెడ్డి జిల్లా ముద్దు అంటూ ఏఐటీయూసీ నాయకులు నినాదాలు చేశారు. కాటేదాన్ ప్రాంతంలోని పరిశ్రమలను తరలించకూడదని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ లోనే యధాతథంగా కొనసాగించాలని అన్నారు. రాజేంద్రనగర్ అస్తిత్వానికి దెబ్బతీసే ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, నిరంజన్, పాషా, నరసింహ, బాలరాజ్, ఆనంద్, రాజు, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్ యాదవ్, బాబు, బాలు పాల్గొన్నారు.

# ప్రగతి ఎనక్లేవ్ పార్కుల అభివృద్ధిపై పరిశీలన

**మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

**వాస్తవం : శేర్లింగంపల్లి**



మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీ లో ఉన్న పార్కుల్లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కును స్థానికులు, వృద్ధులు, పిల్లలు వినియోగించుకునేలా సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ పరిశీలన చేపట్టినట్లు ఆయన తెలిపారు, పార్కుల్లో వాకింగ్ ట్రాక్, బెంచీలు, లైటింగ్ సదుపాయాలు, గ్రీనరీ అభివృద్ధి, పిల్లల ఆటపరికరాలు త్వరలోనే ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. అని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలోని పార్కు అభివృద్ధి వల్ల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు కాలనీ అందాన్ని కూడా పెంచుతుందని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సమ్మెట ప్రసాద్ గారు,కేఆల్ ఎన్. స్వామి ,హనుమయ్య చౌదరి,రాజేంద్ర ప్రసాద్,నరసింహ రెడ్డి ,వీరఆంజనేయులు,నరసింహరావు నాయుడు , ప్రతాప్ రెడ్డి,నరేష్ నాయక్,శివ ముదిరాజ్,స్థానిక నాయకులు,జిహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## బీసీ భవన్ నిర్మాణానికి

# నిధులు మంజూరు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో బీసీ భవన్ నిర్మాణం కోసం రూ.1.30 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులతో మంగళవారం కలిసి మర్యాద పూర్వకంగా కలిసి, బీసీ సమాజ అభివృద్ధికి కృతజ్ఞతలు తెలుపుతు ఆది శ్రీనివాస్ చేస్తున్న సేవలను అభినందించారు.బీసీ భవన్ నిర్మాణం ద్వారా బీసీ వర్గాలకు ఐక్యత, సామాజిక–సాంస్కృతిక కార్యక్రమాలకు శాశ్వత వేదిక ఏర్పడుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, మండల నాయకులు,మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలి

**వాస్తవం:ధర్మారం**



అత్యవసర సమయంలో ఉన్న క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలని 108 అంబులెన్స్ పెద్దపల్లి జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం ధర్మారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వైద్య పరికరాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న అత్యవసర సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి ఆరె సతీష్, పైలట్ మెరుగు శ్రీనివాస్‌లు ఉన్నారు.



# ఆయిల్ ఫామ్ పంట పొలాల క్షేత్ర పరిశీలన

**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ తోటలలో ఏకకాలంలో మల్టీపుల్ క్రాప్స్ సాగు చేసి ఆదాయం పెంచుకునే మార్గాలను తెలియజేయడం లక్ష్యంగా అప్పారావుపేట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో పాటు ఆయిల్ పామ్ తోటలు మరియు క్షేత్ర స్థాయి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ముందుగా అప్పారావుపేట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ లు స్వీకరణ, తూకం, ప్రాసెసింగ్ విధానం, ఆయిల్ వెలికితీత, నాణ్యత ప్రమాణాలు, రైతులకు చెల్లింపుల విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందారు. తదుపరిగా రైతులను రైతు ఏలేటి కిషోర్ ఆయిల్ పామ్ తోటకు తీసుకెళ్లి క్షేత్ర స్థాయి శిక్షణ అందించారు. ఈ తోటలో ఆయిల్ పామ్ మధ్యలో అంతర పంటలుగా కోకోవ,వక్క సాగు చేయడం, తోట సరిహద్దుల వెంట బోర్డర్ పంటలుగా కొబ్బరి, దాల్చిన చెక్క సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు అంతర మరియు బోర్డర్ పంటలను సమన్వయంగా సాగు చేయడం ద్వారా ఏకకాలంలో మల్టీపుల్ క్రాప్స్ పండించి అదనపు ఆదాయం ఎలా పొందవచ్చో రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు దగ్గరలో ఉన్న వివిధ వయసుల ఆయిల్ పామ్ తోటలను కూడా సందర్శించి, మొక్కల పెరుగుదల దశలు, దిగుబడుల తేడాలు, నిర్వహణ పద్ధతులపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై నమ్మకాన్ని పెంచడంతో పాటు, మల్టీ క్రాపింగ్ విధానం ద్వారా దీర్ఘకాలిక, స్థిరమైన ఆదాయం సాధించవచ్చని స్పష్టత కల్పించింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్, ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజర్ ప్రేంసాయి రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్ శ్రీకాంత్, సిరిసిల్ల జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనంత పద్మనాభ స్వామి ఆలయ భూములకు రక్షణ కల్పించండి

**వాస్తవం : రాజేంద్రనగర్**

అన్యాక్రాంతమవుతున్న పుప్పాలగూడ అనంత పద్మనాభ స్వామి ఆలయ భూములకు రక్షణ కల్పించాలని ఆలయ ట్రస్ట్ పాలకవర్గం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాజా గూడా హెరిటేజ్ రాక్ ఫార్మేషన్ వద్ద ఉన్న ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. స్వయంభు గుహాలయముగా ఉన్న ఈ పురాతన ఆలయానికి దాదాపు 800 సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ... ఈ దేవాలయం రజాకారుల దాడిలో విధ్వంసానికి గురైందన్నారు. ప్రస్తుతం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ ప్రత్యేకించి హుండీ ఆదాయం లేకుండా స్థానికుల భక్తుల సహాయ సహకారాలతో గుడి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాణిక్ ప్రభు తోపాటు ఆంజనేయులు, మోహన్ రెడ్డి పలువురు అధికారులు ఆలయ పరిశీలనకు వచ్చారన్నారు. దీంతో ఆలయ నిర్మాణంలో అధికారుల అనవసర జోక్యంపై స్థానిక ప్రజలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వర్గానికి చెందిన దానికి ఐదు ఎకరాలను కేటాయించారని అన్నారు. ఇన్నేళ్ల చరిత్ర ఉన్న ఆలయానికి ప్రభుత్వపరంగా రెండు ఎకరాలను కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి రికార్డులలో ఉన్న ఆలయ భూమి ఎక్కడికెళ్ళిందని ప్రశ్నించారు. హిందూ దేవాలయాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించారు. ఇందుకు పరిష్కార మార్గంగా ఎండోమెంట్ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అధికారులతో సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలయానికి సంబంధించిన స్థలాన్ని కాపాడడానికి స్థానికులు, భక్తులు, ప్రజలు తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ పాలకవర్గం సభ్యులు సత్యనారాయణ, రాజకుమార్, వేణుగోపాల్, గుట్ట మీది నరేందర్, కుమార్ గౌడ్, బాలరాజ్, శ్రీశైలం, చంద్రకాంత్ గౌడ్, విఘ్నేశ్, అజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్‌లో ఉద్యోగ అవకాశాలు

**వాస్తవం: ధర్మారం:**

అంబులెన్స్‌లో ఈఏంటిగా పనిచేయ దానికి పనిచేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్,పెద్దపెల్లి జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ 108 అంబులెన్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహించడానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని అభ్యర్థులు బిఎస్సి ( బిజెడ్సి), బిఎస్సి నర్సింగ్, బిఫార్మసీ, ఏఎన్ఎం,ఎంఎల్‌టి, డిఎంఎల్ టి చదివి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా పనిచేయడానికి సంసిద్ధులై ఉండాలని, అభ్యర్థుల వయస్సు 20 నుండి 30 సంవత్సరాల మధ్యలో ఉన్న వారు ఈనెల 22న గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి సూపరిండెంట్ హాల్ సెకండ్ ఫ్లోర్‌లో తమ ధ్రువీకరణ (ఒక జత జిరాక్సు) పత్రాలతో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం






2 గంటల మధ్యలో హాజరు కావాలని సూచించారు.



### మల్లంపేట్ గ్రామ సర్పంచ్‌ని సన్మానించిన

# ఎస్సీ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఇటీవల మల్లంపేట్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన,తాళ్ల వెంకటమ్మ బాపును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన చెన్నూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం భాస్కర్ ఆసంపెల్లి తిరుపతి ఎన్నం భాస్కర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### మునిసిపల్ ఎన్నికలలో

# గులాబీ జెండా ఎగరేయాలి


వాస్తవం : చెన్నూర్ ఆర్సి



హడావుడి మాటలు కాదు చేసిన పనులే గుర్తుంటాయి ..కొటపల్లి మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్.ఇవి రాజకీయాల్లో క్షణిక శబ్దాలు మాత్ర మేప్రజల జీవితాల్లో మిగిలేది మాత్రం చేసిన పనిగత పదేళ్లలో కేసీఆర్ పాలనలోప్రచారం కాదు -- ప్రతి ఇంట్లో మార్పు కనిపించింది. రైతుబంధుతో రైతుకు పెట్టుబడిమిషన్ భగీరథతో ఇంటింటికీ నీళ్లు కళ్యాణల క్ష్మి–షాదీముబారక్?తో ఆడబిడ్డకు భరోసాఆరోగ్యశ్రీతో పేదవాడికి కార్పొరేట్ వైద్యంగురుకులాలతో విద్యలో విప్లవంపల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖల మార్పు ఇప్పటి పాలనలోశబ్దం ఎక్కువ స్పష్టత తక్కువహడావు డి ఎక్కువఇప్పటికైనా 420 హామీలు కాకుండా మా బి ఆర్ ఎస్ మున్సిపాలిటీ అభ్యర్థులను గెలిపియాలనికోట పల్లి మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్ పేర్కొన్నారు.

# ఎంజీఎంలో పరీక్షల తిప్పలు

### టెక్నీషియన్ల కొరతతో రోగుల అవస్థలు



వాస్తవం : హన్మకొండ

ఎంజీఎం ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇటీవల జరిగిన బదిలీల్లో ఎంజీఎం నుంచి 14 మంది, కేఎంసీ సూపర్ స్పెషాలిటీ నుంచి ఐదుగురు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అయితే వారి స్థానంలో కొత్తవారు రాకపోవడంతో రోగ నిర్ధారణ పరీక్షలు సకాలంలో జరగడం లేదు. గంటల తరబడి వేచి చూడాల్సి రావడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖాళీలను భర్తీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# తెలంగాణ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక హరీశ్ రావు

### మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : జగదేవపూర్



తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకగా గుర్తింపు పొందిన మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై అక్రమ కేసులు పెట్టి రాజకీయంగా అణిచివేయాలని రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తోందని జగదేవపూర్ బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ ఎంపీటీసీ కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నించడం,బొగ్గు స్కాం వంటి అక్రమాలను బయటపెట్టడం నేరమా అని వారు నిలదీశారు.తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం తపించే సేవకుడిగా హరీశ్ రావు ఇరవై ఐదు ఏళ్లకు పైగా తన రాజకీయ ప్రస్థానంలో నైతిక విలువలను పాటిస్తూ పట్టుదలతో పనిచేసి ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేసిన తర్వాత కూడా హరీశ్ రావుపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకను అణిచివేయాలనే కుట్రలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు.ఈ పరిణామాలన్నింటినీ తెలంగాణ సమాజం గమనిస్తోందని, యావత్ తెలంగాణ ప్రజలు హరీశ్ రావు వెంట ఉన్నారని వారు తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడే వ్యక్తి కాదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తారని ధీమా వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కోరిన కోరికలు తీర్చే చిత్తారమ్మ దేవి

వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో చిత్తరమ్మ దేవి ఆలయం ఉంది.ఈ ఆలయానికి దశాబ్దాల చరిత్ర ఉంది.ప్రతి సంవత్సరం సంక్రాంతి తరువాత ఘనంగా చిత్తరమ్మ దేవి జాతరను నిర్వహిస్తారు. ఒకప్పుడు గాజులరామారం ప్రాంతం నిర్జీవంగా ఉండేది. 1970–1977 సంవత్సరం మధ్యకాలంలో గ్రామంలో తీవ్రమైన సంక్షోభం తలెత్తింది. ఈ సంక్షోభంతో గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు, వర్షాలు సరిగా పడక రైతులు పండించిన పంట చేతికి రాక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో గ్రామ ప్రజలంతా ఆలోచించి మూడు చింతలపల్లి, కరకట్ల గ్రామంలో చిత్తరమ్మ దేవి ఆలయంలో ఉన్న పసుపు కుంకుమను తీసుకువచ్చి, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. 1976 సంవత్సరంలో ఇదే ప్రాంగణంలో అమ్మవారిని తిరిగి పున ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా చిత్రమదేవి విరాజిల్లుతుంది.ఈ ఆలయంలో రేణుక ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి, నాగదేవత ఉపాలయాలు ఉన్నాయి. ఆగమ శాస్త్ర ప్రకారం అమ్మవారికి నిత్యం పూజలు నిర్వహిస్తారు.

# గజ్వేల్‌లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు

### ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

### 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



గజ్వేల్ ఐఓసీలో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా గజ్వేల్ పట్టణంలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళలందరినీ గజ్వేల్ ఐ ఓ సిలో అనేక సార్లు కలవడం జరిగింది అన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అన్నియు మహిళా మొదటిది ప్రాధాన్యమే అన్నారు.గజ్వేల్ నియోజకవర్గం వారిగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా మొత్తంలో 12,500 ఇండ్లు మంజూరు జరిగిందని అందులో 90 శాతం గ్రౌండింగ్ చేశారని 80 శాతం మందికి ఆయా స్థాయిలో డబ్బులు కూడా వారి అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చడం,పేద వారి నాణ్యమైన ఆహారం అందించడం కోసం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్,వడ్డీలేని రుణాలు గజ్వేల్ అర్బన్‌లో 1 కోటి 28 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో చేయడం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్హులే గ్రూపులో ఉన్నవారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు.వార్డుల వారీగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీలో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలను స్వీకరించి మహిళలకు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా లబ్ది పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఏఎంసి ఛైర్మన్ నరేందర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకిషన్, తహసిల్దార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**జెడ్పి సీఈవో డి పురుషోత్తం**

**వాస్తవం : మరిపెడ**



మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పి సీఈవో డి పురుషోత్తం అన్నారు. మంగళవారంమహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ 14 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మరిపెడ కమిషనర్ రామదుగు విజయనాథ్‌తో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వీధివిక్రియ దారులకు ప్రభుత్వం నుండి 1216 మంది మహిళలకు సుమారు కోటి 24 వేల రూపాయలు లోన్ ఇప్పించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వ వారికి చేయూతను అందిస్తుందన్నారు. మహిళా సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేయకుండా ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ విజయలక్ష్మి,సెమీమ్,పులి ఉమా,గంధసిరి ఉమా,రాజేశ్వరి,రజిత,పార్వతి,ఉమారాణి,లక్ష్మి,స్వరూప,సరిత,మమత, తోపాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ప్రమాదకరంగా రహదారులు



**వాస్తవం : హన్మకొండ**

నగరంలోని రహదారులపై చాలా చోట్ల భారీ గుంతలు ఏర్పడి వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి.కేయూ క్రాస్ నుంచి పెద్దమ్మ గడ్డ మీదుగా ములుగు రోడ్డుకు వెళ్లే యాదవ నగర్ మూలమలుపు ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడింది.ప్రమాదానికి హెచ్చరికగా స్థానికులు ఈ గుంతకు నాలుగు వైపులా బస్తాల్లో ఇసుక నింపి అందులో కర్రలను ఏర్పాటు చేసి ఎరుపు రంగు కవర్ కట్టారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

### మార్కండేయ నగర్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా

# 'దూస రఘు' ఘన విజయం

**నరేష్ పై 79 ఓట్ల మెజారిటీతో గెలుపు**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ భావన ఋషి సమాజ సేవా పద్మశాలీ సంఘం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం సాధారణ ఎన్నికలను తలపించాయి. హోరాహోరీగా సాగిన ఈ పోరులో దూస రఘు అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు.మార్కండేయ నగర్ కాలనీలోని పద్మశాలీలకు మొత్తం 326 ఓట్లు ఉండగా, అధ్యక్ష స్థానానికి దూస రఘు, మద్దిరాల నరేష్ పోటీ పడ్డారు.ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నికల అధికారులు బూర సదానందం, జిందం బాలకిషన్, మహేష్,శ్రీనివాసులు ఓటింగ్ పద్ధతిన ఎన్నిక నిర్వహించారు. మొత్తం 326 ఓట్లకు గాను 257 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఓట్ల లెక్కింపులో దూస రఘుకు 168 ఓట్లు రాగా, మద్దిరాల నరేష్?కు 89 ఓట్లు వచ్చాయి. దీంతో 79 ఓట్ల భారీ మెజారిటీతో దూస రఘు విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. రఘు గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు, కాలనీ వాసులు మార్కండేయ నగర్?లో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రఘు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**వాస్తవం : మాడుగులపల్లి**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలం కోయిలపాడు అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం సిడిపిఓ చంద్రకళ,సర్పంచ్ మారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు అదేవిధంగా గర్భిణీలు బాలింతలు పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, పంచాయతీ కార్యదర్శి వణాకం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి,అంగన్వాడి టీచర్ పార్వతి,ఆయా జ్యోతి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 4 కోట్లతో అందోల్ జోగిపేటకు సమైక్య సంఘాల భవనాలు

**నాలుగు రోజుల్లో శంకుస్థాపనలు**

**మహిళా సంఘాలకు రూ.74.26 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**6,584 మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**వాస్తవం : అందోల్**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మంగళవారం జోగిపేట పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కులు, అలాగే ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,మహిళా సంఘాల ద్వారా గ్రామీణ, పట్టణ స్థాయిలో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాలకు మొత్తం రూ.74.26 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేసారు.ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల్లో ముందడుగు వేయాలని సూచించారు.అలాగే మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మొత్తం 6,584 మంది మహిళా సభ్యులకు ఇందిరమ్మ చీరలను మంత్రి పంపిణీ చేసారు. పేద మహిళలకు గౌరవం, భరోసా కల్పించడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తున్నాయని, భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.ఆందోల్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాట్లు అయితే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి అన్నారు. పార్టీలకతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో ఆందోల్ లో ఐదు ఎకరాల భూమిని ప్లాటుగా విభజించి పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు.అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్న బియ్యం సరఫరా, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య,అడిషనల్ కలెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా పీడీ రామాచారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, తహసిల్దార్ మధుకర్ రెడ్డి,





మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్,చిట్టిబాబు,డాకూరి శంకర్,ప్రవీణ్ కుమార్,నాని,రంగ సురేష్,డాకూరి వెంకటేష్,డాకూరి శ్రీను అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల బాధ్యతలను నిర్వర్తించాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ,నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కరదీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎసచవతీతీచసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి,జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం,మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,జి అన్వేష్,మాస్టర్ ట్రెయినర్లు, పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు అన్ని వసతులు కల్పించాలి

**నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు**

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ కోసంముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు.ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి ,తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపుకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ చిందం మహేష్

వాస్తవం : రామగిరి



సింగరేణి కార్మికుల ఫిర్యాదుపై పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.సింగరేణి కార్మికులు పన్నూర్ గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ వెంటనే స్పందించగా,సింగరేణి కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.మంగళవారం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ టౌన్,జోన్-1 ,జోన్-2 క్వార్టర్స్‌లో ఉన్న బోరు పంపు (చేతి పంపు) పనిచేయకపోవడంతో సింగరేణి కార్మికులు ఫిర్యాదు చేశారు.ఆ ఫిర్యాదును పరిశీలించిన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ వెంటనే స్పందించి,బోరు పంపుకు మరమ్మత్తులుచేయించి, కాలనీ వాసులకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుక న్నారు.ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి,వార్డ్ సభ్యులు మున్ని,సుధాకర్,స్వప్న, వైష్ణవి కాంగ్రెస్ నాయకులు,నవీన్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏఈ రాజ్ కుమార్**



వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని పలు పారిశ్రామిక వాడల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ రాజ్ కుమార్ తెలిపారు.నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్న నేపథ్యంలో కళ్ళకల్,ముప్పిరెడ్డిపల్లి,కొండాపూర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనుల కోసం చేపడుతున్న ఈ విద్యుత్ కోతకు వినియోగదారులు,పరిశ్రమ యాజమాన్యులు,గ్రామస్తులు అంతా సహకరించాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శాత్రాజ్ పల్లి గ్రామంలో విషాద ఛాయలు**

వాస్తవం : వేములవాడ



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన యువకుడు అక్కెనపల్లి సుజిత్ సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్ సమీపంలోని కొంపల్లి వద్ద తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సుజిత్ మృతితో శాత్రాజ్ పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుజిత్ హైదరాబాదులో బీటెక్ చేస్తున్నాడు.

**మనోహరాబాద్‌లో ప్రారంభమైన**

# సీఎం కప్పు పోటీలు



వాస్తవం : మనోహరాబాద్

మండల కేంద్రమైన మనోహరాబాద్‌లోని జెఎంజే పాఠశాలలో మంగళవారం సీఎం కప్ వాలీబాల్ పోటీ లు ప్రారంభమయ్యాయి.స్థానిక సర్పంచ్ అనుష భాస్క ర్ యాదవ్,ఎంపీడీవో రవీందర్‌తో కలిసి ఈ క్రీడల ను ప్రారంభించారు.క్లస్టర్ పరిధిలోని 12 గ్రామాల నుంచి 6 జట్టు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.పిడి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వాలీబాల్ మ్యాచులు జోరుగా కొనసాగాయి.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తున్నాయని అధికారులు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు, అధికారులు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్ రే ను ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..టిబి ముక్త బారత్ లో భాగంగా 24 లక్షతో మొబైల్ ఎక్స్ రే ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.ప్రజా ఆరోగ్య లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన టీబీ రోగులకు మొబైల్ ఎక్స్ రే ల ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్యం అందించేందుకు వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.గ్రామాల్లోకి వెళ్లి టీబీ రోగులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు.నూతన టెక్నాలజీ ద్వారా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.టీబీ నిర్ధాన అయితే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు నెలలు ఉచిత మందులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.వేములవాడలోని వంద పడకల ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.. చందుర్తి మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, త్వరలోనే రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత, చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, మండల వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.





# తైక్వాండోతో బాలికలకు ఆత్మరక్షణ

అబ్బురపరిచిన బాలికల విన్యాసాలు

ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సుద్దాలలో బెల్ట్, సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

వాస్తవం : కోనరావుపేట

మహిళలు బాలికలకు పై జరుగుతున్న అఘాత్యాల బారి నుండి కాపాడుకునేందుకు రక్షణగా తైక్వాండో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ రుషి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సన్ రైజ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 50 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రధాన మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలికలు ఆత్మరక్షణ కోసమని, తల్లిదండ్రులు తైక్వాండో నేర్పించడం శుభ పరిణామం అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలు,బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ విద్యను నేర్పించేందుకు పథకాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు సీఎం కప్ ద్వారా 40 ఆటలను రాష్ట్ర వ్యాప్తంగా ఆడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.బాలికలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయని, మరింతగా తైక్వాండోలో ఉన్నత స్థాయికి ఎదిగి ఒలంపిక్స్‌లో మెడల్స్ రసాధించాలని ఆకాంక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

**అబ్బురపరిచిన విన్యాసాలు**

తైక్వాండో బెల్టు ప్రధానోత్సవం సందర్భంగా బాలికలు చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. బాలికలు తలపై గొంతుపై నుదుటిపై లైట్ ట్యూబ్స్ తో పగలగొట్టడం, పుట్టపై బండరాలను సుత్తితో పగలగొట్టడం, నిప్పుతో ఉన్న టైల్స్ ను చేతితో పగలగొట్టడం,రెండు కర్రలను తిప్పడం,నాంచాక తిప్పడం లాంటి విన్యాసాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్, పాఠశాల కరస్పాండెంట్ స్వామి దాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు కాయల ఎల్లయ్య, సన్ రైజ్ తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరెడ్డి సంజీవ్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు కచ్చకాయల బాలరాజు, రమేష్,వార్డు సభ్యులు,కుంపు అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్,తైక్వాండో కోచ్‌లు విజయసింహాచారి,సంతోష్,నాయకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.





జె.ఇ.ఇ మెయిన్స్ ఆన్లైన్ పరీక్ష ఏర్పాట్లను

# పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



వాస్తవం : రామగిరి

మంథని జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు జె.ఇ.ఇ మెయిన్స్ ఆన్లైన్ పరీక్ష బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి.రోజు రెండు సెషన్స్ 80 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారు.పరీక్షకు సంబందించిన ఏర్పాట్లు కళాశాలలో పూర్తయినాయి.పరీక్షా కేంద్రాన్ని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ డి.వేణు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రిన్స్ పాల్ బి. విష్ణువర్ధన్ ను పరీక్షకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ల్యాబ్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ప్రిన్స్ పాల్ ను కోరారు.వీరి వెంట రామగిరి తహసిల్దార్ పి.సుమన్,ఆర్.ఐ మహేష్ కళాశాల పరిపాలనాధికారి సుమన్,సిబ్బంది పాల్గొన్నారు.

## మురికి కాలువలో చెత్తాచెదారం తొలగింపు


పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని ఏడవ వార్డు ప్రధాన రహదారిలో మంగళవారం మురికి కాలువలో పేర్కొని పోయిన చెత్తాచెదారం తొలగింపు జరిగింది.ఈ పనులను స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు పరిశీలించారు.ఆర్ అండ్ బి రోడ్డు పక్కన కాలువలో భారీగా పిచ్చి మొక్కలు పెరిగాయని మట్టి కూరుకొని పోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు దీంతో స్పందించిన సర్పంచ్ పల్లె ప్రతిమ జే.సి.బి ద్వారా ఈ చెత్తాచెదారం తొలగించేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్,స్థానిక వార్డు సభ్యులు ఖండే సాహితీ పోశం,మాజీ సర్పంచ్ నాడెం లింగయ్య పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# 50 కిలోమీటర్ల పరిధిలో సేవలను ప్రారంభించిన 'డిగ్నీమూవ్'




**వాస్తవం : జూబ్లీహిల్స్**

శారీరక వైకల్యం, వృద్ధాప్యం, అనారోగ్యంతో గడప దాటని వారికి అండగా నిలిచేందుకు ఏసీటీఏస్ మొబిలిటీ లింక్ ప్రైవేట్ లిమిటెడ్ 'డిగ్నీమూవ్' పేరుతో వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇది దేశంలోనే మొట్ట మొదటి ప్రీమియం లగ్జరీ సహాయ రవాణా వ్యవస్థ. ఈ సేవలను ప్రారంభిస్తూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని హోటల్ దసపల్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్నీమూవ్ మేనేజింగ్ డైరెక్టర్ కే. వెంకట రమణ ప్రసాద్ మాట్లాడుతూ గడప దాటి స్వేచ్ఛగా ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని శక్తివంతం చేయడమే తమ లక్ష్యమన్నారు. వైద్య అవసరాలు, దైనందిన ప్రయాణాలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, గౌరవప్రదమైన ప్రయాణాన్ని అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సేవలను టెలిఫోన్, వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహించనున్నామని చెప్పారు. ప్రస్తుతం యాభై కిలోమీటర్ల పరిధిలో సేవలు అందించనున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో ఈ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పరిమిత కదలిక ఉన్న వ్యక్తుల కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేసిన భారతదేశపు మొదటి ప్రీమియం లగ్జరీ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ ఇదన్నారు. ప్రత్యేకంగా కస్టమైజ్ చేసిన మెర్సిడెస్ స్ప్రింటర్ వాహనాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక వీల్‌చైర్లు, వైద్య శిక్షణ పొందిన సిబ్బంది, సమగ్ర ఆన్‌బోర్డ్ సౌకర్యాలతో బెడ్‌సైడ్ నుంచి బెడ్‌సైడ్ వరకు ప్రయాణాన్ని అత్యుత్తమ భద్రతతో అందిస్తుందని తెలిపారు. వైద్యులు, ఫిజియోథెరపిస్టుల బృందం దీనిని స్థాపించారన్నారు. శిక్షణ పొందిన డ్రైవర్లు, కేర్‌గివర్ల మద్దతుతో పరిమిత కదలిక ఉన్న వారు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు చక్కటి పరిష్కారం అందించనున్నామని చెప్పారు. . శస్త్రచికిత్స అనంతర రోగులు, వృద్ధులు, గర్భిణీలు, శారీరక వైకల్యం ఉన్న వారు, పరిమిత కదలిక కలిగిన వ్యక్తులు, మెడికల్ టూరిజం రోగులకు ఉపయోగపడనుందని తెలిపారు. సొంతంగా కస్టమైజ్ చేసిన మెర్సిడెస్ స్ప్రింటర్ వాహనాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. విశాలమైన క్యాబిన్లు, ఏడీఏ ప్రమాణాలకు అనుగుణంగా హైడ్రాలిక్ లిఫ్టులు, సేఫ్టీ యాంకర్లు అనేక ప్రీమియం సౌకర్యాలతో రూపకల్పన చేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలలో ముఖ్యంగా.. బీఎల్ఎస్ సర్టిఫికేషన్, వైద్య శిక్షణ పొందిన డ్రైవర్లు, ప్రత్యేక కేర్ గివర్లు, ఆక్సిజన్ సిలిండర్, ఫస్ట్-ఎయిడ్ కిట్, నిరంతర టెలి-మెడిక్ పర్యవేక్షణ, డబ్ల్యుసీ-19 ప్రమాణాల వీల్‌చైర్లు, ఏడీఏ-కంప్లైయంట్ హైడ్రాలిక్ లిఫ్టులు, శానిటేషన్ ప్రోటోకాల్స్, బెడ్‌సైడ్ నుంచి బెడ్‌సైడ్ వరకు సౌకర్యంతమైన సహాయం, లైవ్ వీడియో మానిటరింగ్, టెలీ-మెడిక్ పర్యవేక్షణ, కుటుంబ సభ్యులకు వీడియో యాక్సెస్ రియల్ టైమ్ జీపీఆర్ఎస్ ట్రాకింగ్, ఉచిత రిఫ్రెష్‌మెంట్లు, ఆన్‌బోర్డ్ వినోద సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేరణాత్మక వక్త, ఇన్‌క్లూజన్ కార్యకర్త, సాహసవీరుడు సాయి ప్రసాద్ విశ్వనాథన్ హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి సేవలకు సంబంధించిన వాహనాన్ని బెలూన్ ఊపి ప్రారంభించారు.

---

### కాంగ్రెస్ పార్టీలో చేరిన

## సర్పంచ్, ఉపసర్పంచ్





**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ మహేష్ యాదవ్, ఉపసర్పంచ్ బాబు ముదిరాజ్ మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కే కే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తూ మల్లారెడ్డిపేట గ్రామ అభివృద్ధికి తను కృషి చేస్తానని, అలాగే చారిత్రాత్మక వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

## ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలి



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చింతల్‌లోని జై 'స్ బాంక్వెట్ హాల్‌లో హిందూ ఐక్యతపై మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. జనవరి 24న బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభ / హిందూ ఐక్యత సభకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, హిందూ సమాజంపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, కబ్జాలు, దేవాలయ భూముల పరిరక్షణ వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలంటే హిందువులంతా ఏకతాటిపై నిలబడి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జనవరి 24న బాలా పూర్‌లో జరగనున్న ధర్మ రక్షణ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల హిందువులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. బాలాపూర్ సభకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను సంప్రదించవలసిందిగా సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి, స హ-కన్వీనర్ కట్టా కుమార్,ప్రముఖ హిందూ నాయ కులు గరిగే శేఖర్ ,పులి బాలరాం గారు, కంది శ్రీ రాములు ,బీజేపీ ఓబీసీ నాయకులు శ్రీధర్ ,నల్ల జై శంకర్ గౌడ్, గాజుల లక్ష్మీ,సుజాత,చంద్రకళ,మహేశ్వరి, డోలీ రజనీకాంత్ ,సుబ్బారావు, కృష్ణయ్య, సిద్ది రాములు,వేణు గోపాల్,గణేష్ ఉత్స వ కమిటీ సభ్యులు, వివిధ హిందూ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## మందమర్రిలో దుమ్మెత్తి పోస్తున్న బాంబుల దెబ్బలు

**దుమ్ము, బ్లాస్టింగ్ శబ్దాలతో దడుసుకుంటున్న పట్టణ ప్రజలు**

**సింగరేణి ఏరియా జీఎంకు ఎన్జీవో ఆధ్వర్యంలో..వినతిపత్రం**



**వాస్తవం :మందమర్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కేకే-2 ఓపెన్ కాస్ట్, ఇసుక బంకర్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం వెలువడుతున్న దుమ్ము ఒ ధూళి, బ్లాస్టింగ్ శబ్దాల కారణంగా మందమర్రి అదేవిధంగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మదర్ థెరీస ఎడ్యుకేషనల్ , సోషల్ సర్వీస్ సొసైటీ (ఎన్జీవో )ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కారణంగా.. అనేక ఇళ్లలో గోడలు, రేకులు పగిలిపోతుండటంతో పాటు, ప్రజలు ఊపిరితిత్తుల రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. భారీ లారీలతో బొగ్గు తీసుకెళ్లే సందర్భంలో.. పైన తాటి పత్రి కప్పకుండా.. ప్రధాన రహదారులపై బొగ్గు పెల్లలు పడుతూ.. రహదారి మొత్తం దుమ్ముమయంగా ..ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా..కార్బన్ డయాక్సైడ్‌తో కమ్మేస్తూ.. రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారాయి .ఈ విపరీత సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మందమర్రి ఏరియా జీఎంకు ఎన్జీవో ఆధ్వర్యంలో ..వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో.. బోరిగం వెంకటేష్, మాధవన్, వడ్లకొండ కనకయ్య, జక్కని సత్యనారాయణ, అల్లంల పవయ్య, అద్దూరి సాంబమూర్తి, నందిని శ్రీధర్, గుడికందుల రమేష్, దాసరి రాజు కుమార్, రవివర్మ, దుర్గ రాజ్, బిరుదు సత్యం, మహిళా సభ్యురాలు రుక్మిణి, సీపెల్లి సాగర్, అల్లంల నగేష్, ఎంవీ రమణయ్య, గడసవేన బుచ్చయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.